The First Telugu Bi weekly in Andhra Desa The only Telugu Newspaper for H E H The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

హైదరాబాదు, (దక్కన్)

సం॥ చందా రూ ౨-౦-౦
అర్థ ,, ,, ౧-౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

GOLKONDA PATRIKA

HYDERABAD (Dn) THURSDAY 12 10 33

ఒక వారము తరువాత ప్రాతపత్రిక కోరినచో వెలకు పరిమితి లేదు

సంపుటము ౭ } శా॥ శ ౧౮౫౫ శ్రీముఖనామసం॥ఆశ్వీయుజ బ॥ ౮ గురువారము ౨-౧-౧౩౪౩ ఫ { సంఖ్య ౪౪

మ. ఘ. వ. ప్రభువుగారికి మనుమడు

యువరాజుగారు పట్నము వచ్చుట

ఆజంజా బహాదరు రాజకుమారుడు అజూరు ౩ వ తేదినాడు ఉదయము ౭ గం ౪౫ నిలకు హైదరాబాదు చేరెను. సర్కారు అధికారులును తదితరులును గూడ రాకుమారుని స్వాగత మొసంగుటకై ప్లాటుఫారముపై నుండిరి. మ. ఘ. వ. నిజాంప్రభువుగారు కూడ స్వాగత మొసగుటకై వచ్చిరి.

ఈ రాకుమారుడు అజూరు ౨వ తేది శనివారమునాడు రాత్రి ౮ గం ౧౫ నిలకు గుల్బర్గా చేరియుండిరి. అచ్చటనుండి మోటారుపై దర్గా హజరత్ ఖ్వాజాబందా నవాజుగారి వద్దకు వెళ్లి ఫాతెహా ముగించిన తర్వాత తిరిగి గుల్బర్గా చేరిరి. రైలుబండిలో మధ్యాహ్నము ౧ ½ గంటలకు గుల్బర్గా వదలిరి.

అజూరు ౩ వ తేదినాడు (౧౭ జమాదిలస్సాని ౧౩౫౨ హిజ్రి) మ. ఘ. వ. నిజాంగారు జారీచేసిన ఒక ఫర్మానులో ఆజంజా బహాదర్ రాకుమారుడు భగవదనుగ్రహమువల్ల క్షేమముతో హైదరాబాదు చేరినట్లును యువరాజుగారి సోదరుడు మొఅజంజా బహాదర్ గారికి ఆరోగ్యము క్రమాభివృద్ధి చెందుచున్నట్లును వారు నవంబరు నెల మొదట రాగలరనియు తెలుపబడినది.

మరియు తేది ౧ అజూరు ౧౩౪౩ నాడు ఉదయము ౮ గంటలకు (ఫ్రాన్సు దేశమందు) నైస్ అను స్థలములో తమకు మనుమడు కల్గెనని ప్రకటింప గల్గినందుకు తమకు ఆనందమగుచున్నదని మ. ఘ. వ. నిజాంగారు ఫర్మానులో తెల్పుచున్నారు. యువరాణి సాహెబ్జాదా దురుషెవర్ (ఆజంజా బహదర్ గారి భార్య) గారికి కుమారుడుదయించెను. పెద్దకొడుకు అగుటచే ప్రభువుగారు ఆశిశువునకు మీర్ బర్కత్ అలీఖాన్ అను పేరు పెట్టినారు. ముకర్రంజా అను బిరుదము నిచ్చినారు. తల్లియు శిశువును క్షేమముగా నున్నట్లును వారు ౧౯౩౪ జనవరిలో హైదరాబాదుకు వచ్చునట్లును ఫర్మాను తెలుపుచున్నది. ఈవార్త విని సంస్థానములోని ప్రజలందరును సంతసింప గలరని మ. ఘ. వ. నిజాంగారు ఆశను సూచించుచున్నారు.

యువరాణి కుమారునితో కూడ హైదరాబాదు వచ్చె రోజు నగరమందు మరొకమారు ఉత్సవ దినముగా పరిగణింపబడును. ఆ తేది ముందు తెలుపబడును. అజూరు ౧ వ తేది సంవత్సరాది యగుటచే యువరాజుగారికి కుమారుడు పుట్టినది కూడ ఆరోజే యగుటచే పుట్టినదినమునకు రాష్ట్రమంతటికి సెలవు వేడుకగా లభించెను.

జయపుర హిందువుల బాధ

జయపుర మహారాజుగారికి మొఱ

గడచిన సంవత్సరము మొహరము పండుగలో గలభా జరిగియుండెను. అప్పుడు కొందరు అరెస్టుచేయబడియుండిరి. వారి విచారణ మహారాజుగారు సంస్థానములో లేనప్పుడు జరిగెననియు అందువలన శిక్షలు అమితకఠినముగా నున్నవనియు రాజపుత్ర హిందూసంఘము బొంబాయి మొఱపెట్టుచున్నది. ఈకఠినశిక్షకు పాత్రులైనవారు హిందువులు. ఈచర్యవలన హిందువుల కందరికిని మనస్సుకు వ్యథగా నున్నదని మొఱలో తెలుపబడినది.

ముగ్గురికి యావజ్జీవము ఖైదు ముగ్గురికి రెండేండ్లు కఠినఖైదు విధింపబడినది. పోలీసువారు ప్రాసిక్యూషనువారను ఇచ్చిన సాక్ష్యము కల్పితమైనదనియు అసత్యమైనదనియు అందరును ఒప్పుకొన్న విషయమేమైనను ఇట్లు జరిగినది. ఈ విచారణవల్లను శిక్షలవల్లను కలిగిన ఫలితము విచారణ విషయములను ప్రత్యక్షముగా తెలిసికొనుచుండువారికి ఆశ్చర్యము కలిగించినది. ఈశిక్షలపై అప్పీలుచేయగా ఒకరికి శిక్ష రెండేండ్ల ఖైదునుండి యావజ్జీవఖైదుకు ఎక్కువచేయబడినది. మహమ్మదీయులకు విధింపబడిన శిక్షలు తగ్గింపబడినవి.

ఈ విషయములలో మతభేద ప్రశంస జేయుట తమ కిష్టము కాకపోయినను, ప్రాసిక్యూషను విరోధములను గుఱించి హిందూముస్లిముల ఐకమత్యమును కాపాడుట తమకు విధిగానెంచి మహమ్మదీయులకు విధించిన శిక్షలను ఎక్కువచేయవలయునని కోరకను తాము వాగ్దానము చేసికొనియున్నను సర్కారులోనుండు అధికారులు మహమ్మదీయులై యుండుటయు వర్తించిన విచారణాఫలితమున్ను కలిపి చూచుకొన్నచో హిందూ ప్రజల మనసులకు చాలా కష్టముగా నున్నదనియు హిందూసంఘమువారు మొఱపెట్టిరి.

హిందూ సంఘమువారు విన్నవించునదేమన తాము కోరినది దయగాని దాక్షిణ్యముగాని కాదనియు న్యాయము మాత్రమే ననియు ప్రభువుగారు విషయముల నన్నిటిని స్వయముగా విచారించి అన్యాయముగా శిక్షపొందినవారిని వదలిపెట్టవలసినదనియు కోరుచున్నారు.

అల్వారు హిందువులకు అన్యాయము

అల్వారు సంస్థానములో హిందువులు ఇప్పటి పాలనలో కొన్ని అన్యాయములకు గురియగుచున్నట్లు తెలియుచున్నది. సర్కారు కొలువులలో కొన్ని ప్రత్యేకముగా మహమ్మదీయులకు అట్టిపెట్టియుంచ బడుచున్నవి. పోయిన సంవత్సరము అల్వారు సంస్థానమందు జరిగిన గలభాలలో రామచరయాళు పండితుని హత్యవిషయములో సంస్థానముయొక్క హైకోర్టువారు గఫూర్ ఖాన్ మహావత్ అను వానికి మరణదండనను విధించియుండిరి. అతడిప్పుడు వదలివేయబడినట్లు తెలియుచున్నది.

త్వరలో అఖిలభారత హిందూమహాసభ సమావేశము కాబోవుచున్నది. ఈసమావేశము సమకాలముగగాని అల్వారు హిందూసహాయకోశ సంఘము యొక్క కార్యదర్శిగారు పైజెప్పినవాటి నేగాక మరికొన్ని హిందువులు అల్వారుసంస్థానములో అనుభవింపవలసివచ్చిన అన్యాయములను పేర్కొని వారికి సహాయపడవలసినదని ఒక ప్రార్థనను జారీచేసినారు

స్త్రీ విద్యకు జంసాహెబ్‌గారి ప్రోత్సాహము

అఖిలభారత మెసన్ మహాసభకు స్వాగతము.

సునతెనహించిన జంసాహెబుగారు అక్టోబరు ౧ వ తేదినాడు అఖిలభారతమెసన్ మహాసభయొక్క రెండవసమావేశమునకు ప్రారంభోత్సవము జరిపిరి. వచ్చిన ప్రతినిధుల కందరికిని ప్రేమపూర్వకమైన స్వాగతమిచ్చి వారు ఇకముందు జరుపుచేయు మహాసభలనన్నిటిని తమ సంస్థానములోనే జరుపవలసినదనిరి. స్త్రీల విద్యను వృద్ధిచేయుట అవసరమనియు, అది ఈదేశమున (ఇండియా) కు చాలముఖ్యావసరమనియునుడివిరి.

"మీరు మహాసభను ముగించిపోవుటకు ముందు ఈ నగరమంతయు చూచుడు. ప్రభువుగారికిని ప్రజలకును గల సంబంధమును చూడుడు. మీరు స్వరాజ్యము కావలెనని అడుగుచున్నారు కదా! ఆ స్వరాజ్యమును మీరు ఇప్పటికే అనుభవించుచున్నట్లు గోచరింపగలదు" అని జంసాహెబుగారు చెప్పిరి.

మహాసభలలో మంచిమంచి భావములను ఉపన్యసించి అంతటితో ఆగియుండు అలవాటు ప్రధికమైనది. ఆ అలవాటు మంచిదికాదనుచు తీర్మానములకు ఆగిన్నక్రియ చేయవలసినదని ఘనతెవహించిన ప్రభువుగారు చెప్పిరి.

కొచ్చిన్ మహారాజుగారి సంచారమునకై రూ ౧ లక్ష

అంతయు రాజప్రతినిధి దర్శనార్థము

ఇప్పటి కొచ్చిన్ మహారాజుగారు ౧౫ సంవత్సరము క్రిందట సింహాసనమెక్కిన పిమ్మట రాజప్రతినిధిగారిని చూడలేదు. కాబట్టి ఇప్పుడు వారినిచూచుటకై ప్రత్యేకమగు రైలుబండిలో జబల్పూరునుండి ఢిల్లీకిపోయిరి. వారుమార్గమధ్యమున పుణ్యక్షేత్రము లన్నిటిని జూచుకొనుచు పోవుచున్నారు వారితోగూడ వారి అంతరంగిక కార్యదర్శియు వారి కుటుంబముతోగలసి ౭౫ మందియు వెంటవచ్చుచున్నారు. ఈ సంచారమునకు రూ ౧ లక్ష పట్టవచ్చునని మహారాజుగారి అంతరంగిక కార్యదర్శిగారు తెలిపిరి. సోదరసంస్థానములలో సమీపముగానుండి అచటి స్థితిగతుల విధమును తెలిసికొనుటయు ఈ సంచారమునకు ఒకవుద్దేశ్యము. ఇప్పటికి బరోడాసంస్థానమున్ను మైసూరుసంస్థానమున్ను చూడబడెను, రెండు చోట్లకూడ మహారాజుగారికి గౌరవయుక్తమైన స్వాగత మీయబడెను.

మహారాజుగారి అంతరంగిక కార్యదర్శి కొచ్చిన్‌సంస్థానమును గూర్చి కొన్నివిషయములను దెల్పిరి. కొచ్చిన్‌సంస్థానప్రభువుల కుటుంబములో గౌరవము అవశ్యము దానికివిరుద్ధముగ ఆప్రభువులింతవరకు వర్తింపలేదు. అన్నివిధముల అభివృద్ధికిని సంస్థానప్రజలకు అవకాశము ఈయబడినవి. సంస్థానమునకు మూడుపాళ్లలో రెండుపాళ్లు ప్రజలెన్నుకొన్న ప్రతినిధులతోను మిగత ఒకపాలు ప్రభుత్వమువారు ఏరుకొన్న సభ్యులతోను కూడి యేర్పడిన శాసనసభయొకటి గలదు ఈ సభ అధికారులకు సంస్థానపరిపాలనలో సలహానిచ్చుటయేగాక చాలఅధికారబలము కలిగియున్నది. ఆదాయవ్యయముల అంచనాల చర్చచేయునపుడు రాజకుటుంబమువారు చేయవలసిన ఖర్చును అసభవారు నిర్ణయింతురు. అంచనావేయబడిన మొత్తముకంటె ఎక్కువఖర్చు పెట్టవలసివచ్చినచో శాసనసభవారిమంజూరు అవసరము.

కొచ్చిను సంస్థానములో ముద్రణావృత్తికి గాని వార్తాపత్రికలకు గాని కంటకమైన శాసనము లేదు. ఇంగ్లీషుభాషలోను తెలుగుభాషలోను అనేకపత్రికలు ప్రకటింపబడుచున్నవి. సంస్థానముయొక్క విస్తీర్ణము ౧౫౦౦ చదరపుమైళ్లు. ఇందులో ౭౦౦ చదరపుమైళ్ల అడవికలదు జనసంఖ్య ౧౦౦౦౦౦౦. బాలబాలికలకు చదువుకై [illegible] ఉన్నతపాఠశాలలున్ను ౨ కళాశాలలున్ను గలవు. ౭౦ ప్రైమరీస్కూళ్లును మిడిల్‌స్కూళ్లును గలవు సంస్థానప్రజలలో నూటికి ౨౦ కంటె ఎక్కువమంది స్త్రీపురుషులు చదువునేర్చినవారు సంస్థానముయొక్క భూమ్యాదాయములో చాలభాగము విద్యకై ఖర్చుచేయబడు చున్నది.

మహారాజు పూర్వాచార ప్రియుడగు హిందువే అయినను వారి సంస్థానములో హరిజనులు ఏకిష్టములేక సనాతనహిందువులు మాత్రము చేరదగిన ఒక్కమత్తశాఖనిసిది ప్రతిప్రభుత్వశాఖలోను నిరభ్యంతరముగా చేరవచ్చును. పాఠశాలలలోను కళాశాలలలోను అన్ని తెగల బాలబాలికలు కలిసిమెలసి యుందురు.

కొచ్చిను సంస్థానపాలనము దివానగు హెర్బర్టు ఐ. సి. యస్. గారి వశమున నుంచబడియున్నది. మహారాజుగారికి దివానుపై సంపూర్ణవిశ్వాసముగలదు. కొచ్చినలో ప్రభువుగారి చెల్లెలికుమారునికే సింహాసనముహక్కు, ప్రభువుగారి కుమారునికిగాదు. సంస్థానమందలి పరిశ్రమలకు రాజపోషణయున్నది గాని అనుకూలపరిస్థితులు తక్కువ. దీనికి తోడుగా ఆర్థికదుస్థితి నిరుద్యోగబాధను చాలాయెక్కువ చేసినది.

త్రిపురమహారాజు సంచారము

త్రిపురసంస్థాన మహారాజు అగు వీరవిక్రమకిశోర మాణిక్యబహద్దరుగారు ఏనుగులపై రాబోవు కార్తికలో సంస్థానములోసంచారముచేయగలరు ఈ సందర్భమున సంస్థానముయొక్క నూతనకార్యస్థానములగు ఫెన్నిలోను బెలానియాలో ప్రభువుగారికి సత్కారమొసగుటకు ఏర్పాట్లుచేయబడు చున్నవి అగర్తలకు పోవుటకుముందు ప్రభువుగారిచట ఒకరోజు గడపెదరు. ఇట్టిది త్రిపురసంస్థాన చరిత్రలో నిదివరకెన్నడును జరిగియుండలేదు. సంచారముచేయ వలసిన ప్రదేశము ౧౦౦ మైళ్లు. కొండలమధ్య.

సంస్థానపతుల సంచారము

భోపాలు నవాబుగారు ౭ వారములు సిమ్లాలో, పోలోఆట, ఎలుగుబంట్లవేట, పావురముల ఆట మొదలగు క్రీడల ననుభవించి అక్టోబరు ౭ వ తేది శ్రీనగరు వదలిరి.

పాటియాలా మహారాజుగారు సిమ్లానుండి తమ సంస్థానమునకు మాండి, జోగేంద్రనగర్, చంబా, డల్హౌసీలగూడా కొండలగుండా నడచిపోయెదరు. సంస్థానము చేరునంతవరకు పరిపాలనకై ప్రభువుగారు మహారాణి, యువరాజు, సర్ లికత్ హయత్ ఖానుగారు కలిసి ఒక కమిటీని నియమించినారు. ప్రధానమంత్రిగారిద్వారా తప్ప మరొకవిధమున, తమకు పత్రములనుగాని పంపగూడదని ప్రభువుగారు ఏర్పరచినారు.

రాంపూరులో గలభా వదంతులు

రాంపూరులో కొన్ని భూమ్యాదాయపు సంస్కరణముల విషయములో గలభాచేసినారనికొందరు అరెస్టుచేయబడినట్లు తెలియుచున్నది. ఆగలభా మిక్కుటమైనందున సభలు జరుపకూడదను ఉత్తరువు చేయబడినదను వదంతియు సేనలు ఢిల్లీనుండి పంపబడినవను వదంతియు నిరాధారములని తేలినది.

పల్లెటూరి ప్రజల నివేదనము

దీపావళికి జంతుహింస వదలుడు

ఒక విజ్ఞప్తి

౨౧-౧-స॥-౧౩౪౩ ఫసలి:—

సోదరులారా

గోవుల సహాయముకలన వృద్ధిపొందిన పశువులచే పొలము లా దున్నబడును; గానుగలా ఆడ్వబడును. బరువులా మో యబడును. వాటిపురీషమూ ఎరువుగను వంటచెరుకుగను. గో మూత్రమూ ఔషధప్రాయముగను సేవింతురు. పాలు, పెరు గు, వెన్న, మజ్జిగ, మొదలగునవి యాకడుపార ననుభవింతు రు, నల్లగొండజిల్లా, మిర్యాలగూడెం దేవరకొండ మొదలగు తాలూకా గ్రామాదులలో సర్వవర్ణములవారు గోమాతను స్వప సాయంబులకు యోగించు చున్నారు. కొరడాలతో కొట్టి, తృప్తి తీరక, జయస్థానములయందుతిన్ని పశుహింస పరాయణు లుచేయు కథనువర్ణించుటకు నోరు. వ్రాయుటకు చేయిరాదు. భగవంతుడు తనచే సృజింపబడిన జంతుసర్గమును తనకొరకు బలియివ్వమనివాడని గోవులు గొర్రెలు మొదలయినవాటిని మం త్రములు జపించి చంపుటవలన పాతకము ఘటిల్లదనుట తె లియవలసినయా? ఆచరించుట మానవధర్మమా? రక్తము త్రా గుట, దూరగాయను మానటయు, నెంత యుక్తియుక్తము గా నున్నదో యోచించుడు. అనేక సజ్జనులు, మాత్రాభగవ వంగీ కరించి, రాబోవు దీపావళిపండుగలయ ధనపూజను మొదలగు పండుగలను తాముచేయుచున్న ఘోరమైన పసుబలులు జీవ హింసలు మానవలయుగాక! గ్రామాధ్యోగులు మాని, మాన్పిం చి, పవిత్రమగు ఫలపుష్ప నైవేద్యాది ద్రవ్యములతో అష్ట వ త్సర్యభూతానియము మానసిక దేవపూజలు సలుపవలెనని ప్రా ర్థించుచున్నాను.

సన్నిధానం లక్ష్మీనరసయ్య శర్మ

—

మేకలు, గొల్లవాడు గుట్టపైనుండి పడుట

(ఒకవిలేఖరి)

భోనగిరి; ౩-౧-౪౩: —

తేది ౧ అజూరు ౧౩౪౩ ఫ. శుక్రవారం నాల్గుగంట లప్పుడు భువనగిరి గుట్టపై ఒకగొల్లవాడు మేకలను మేపుచుం డగా గొప్పవర్షము కురిసెను. అప్పుడు నాలుమేకలు ఒకటి తర్వాత ఒకటి కాలుజారి క్రిందపడినవి. ఒక మేక చనిపోయి నది. తక్కిన్న మూడుమేకలు కుప్పలయినది. గొల్లవాడుకూడా నాల్గుబారలు అడుగులు కొండనుంచి జారి క్రిందపడెను. అ పాయస్థితిలో నున్నాడు. దవాఖానాలో చికిత్స జరుగుచు న్నది. ముందుఏమో.

—

నాగుపాములవంటి పొట్లకాయలు

(ఒకవిలేఖరి) కొండపాక ౮-౨-౧-౪౩ఫ.

ప్రాథమిక పాఠశాలకు భవనము

కొన్నివారములక్రిందట పెషి మోల్వీ మొహమ్మదు విలాయత్అలీ సాహెబ్ గారు (విద్యాశాఖనాజర్) జిల్లా సంగా రెడ్డినుండి దౌరాపై ఇచ్చటి ప్రాథమిక పాఠశాలను పరీక్షిం చుటకై విచ్చేసియుండిరి. వారిచ్చటి పాఠశాల అభివృద్ధిని మరియు, బాలుర విద్యాసక్తిని గని మిక్కిలి సంతసించి ప్రస్తు తమున్నన్న పాఠశాల బాలురసంఖ్యకు సరిపడదని నూతన పాఠశాలభవన నిర్మాణము నకై పై అధికారిగారికి విశదీకరిం చిరి. ఇదిపూర్వము ఎంతయో పాటుబడి అనేకశాఖనుండి ఒక విశాలస్థలమును గ్రామమునకు తేదలచినన్న దానిని పాఠశాలభవ నము'' మార్చవలయునని (జిల్లా కలెక్టర్‌గారికి) మురాశిలా ద్వారా తెల్పుకొనిరి మ॥ రా॥ జె॥ మొహతెమీం సా॥ గారి ప్రోత్సాహముచే పైమండలాధికారిగారు మిగుల శ్రద్ధవహించి తోడనే విద్యాశాఖవారి స్వాధీన పర్చవలయునని తహశీల్దార్ సా॥గారికి మురాశిలా ద్వార తెలపర్చిరి. ఇప్పుడు పైస్థలము ఉపాధ్యాయుల, మరియు, బాలుర అక్పప్తముచే పాఠశాల స్వాధీనములో ఇవ్వబడియున్నది. ఇట్టికార్యము ప్రారంభించిన జనాబు మోల్వీమహమ్మదు సబ్దత్ అలీ సా॥ హెడ్ మాష్టర్ గారు, వారి అసిస్టెంటులగు మోల్వీమహమ్మదు అబ్దుల్ల సా॥ గారు మిక్కిలి ప్రశంసనీయులు. ప్రస్తుత పై సర్దార్ అలీ సా॥ గారి పరివేతనము దేశుముఖ్ (దేశుమాల్) పాఠశాలయందు అమర్చియున్నది. వారికృతజ్ఞతను ఈపత్రిక మూలముగ వెల్ల డించుచున్నాము.

ఉపాధ్యాయులకంటె పదిరెట్లు ఎక్కువ పాటుబడి మంచిస్థలమును పాఠశాల భవననిర్మాణమునకై సంపాదించుట కు ప్రయత్నించిన శ్రీయుత టి. శంగయ్య గు॥ మాలిపటేలు గారు, మరియు, బి. రామారెడ్డి గు॥ పట్వారి గారు కొరదగి యులు.

ఇట్లు తమప్రజల విద్యాభివృద్ధికై లక్ష్యలకొలది విరా ళములొసంగు, దయామయులగు.మ. ఘ. వ నిజాం ప్రభువకే ణ్యులకు, సహస్ర వందనము లర్పించుచు వారి కృతజ్ఞతను వేనోళ్ల చాటుచున్నాము.

రైతులకు రికం భయము

—

ఇచ్చట పునాసలు చక్కగ ఫలించక వర్షమైపులకు కొద్దిగ రోగములు తగిలినందువలన రైతులు ముందు తహసీల్ రకము ఎట్లు భరింతుమని మిక్కిలి విచారగ్రస్తులై పరితపించు చున్నారు,

పడగలుండు పొట్లకాయలు

—

ఈగ్రామమందు తమిశెట్టి రామయ్య గా॥ నారాయణ ను మ కోమటిగలరు. అతడు తన పెరటిలో పొట్లచెట్టు నొక దానిని పెటియుండెను. అట్టిచెట్టునకు పూవులుపూచి ,,నాగు పాములవలె'' పడిగ లెత్తుకొని మూతులు ముందరికి సాచి నా లుకలు తీయునట్లు కాయలు కొచుచున్నవి ఈ వింతను, గని గ్రామస్థులు, మరియు, ఇంకెవారు చాల ఆశ్చర్య మొందు చున్నారు.

కలిప్రబలం ఆశ్చర్యంపూర్వం అను సామెతగా నున్నది.

—

దేవరకొండలో రష్యా దేశీయుడు

—

నల్లగొండనుండి జిల్లా మొహతెమీం సా॥గారు పోయిన వారము నల్లగొండకు వచ్చిరి వారికి వారి ఉద్యోగ విషయ ములలోనేగాక ప్రజాక్షేమమందును మంచి అనురాగముకలదు.

దేవరకొండలో క్రైస్తవపాదిరీ రెవరెండువాట్ దొరగా రింటికి పోయినవారములో ఆయావాన్న్యాగు నుండి సిరియా క్రైస్తవుల పాదిరీయగు సేముయల్ గారు వచ్చి బైబిలు ఉప న్యాసములు నిచ్చిరి ప్రొఫెసర్ జీవరత్నం గారును ఉపన్యా సాకరించిరి మఠియొకడు రెవరెండు డాక్టర్ జె. డిక్ గారు దక్షిణరష్యాలో మెనసైటులుండుచోట నుండివచ్చి ఉపన్యా సముల నొసగిరి. దక్షిణరష్యాలో రాజకీయముగాను అధికము గానుకూడ భయంకరస్థితి లుదయించుటవలన ఈ రెవరెండు గారు భార్యతోకూడ ఇంగ్లాండునా, కొనను, హిమాలయాల గుండా కాశ్మీరమునకువచ్చి అచ్చటినుండి దేవరకొండకు వచ్చి నారని ఒకవెలిపత్రికకు ఒకవిలేఖరి వ్రాయుచున్నారు.

—

ప్రకటన

ఇందువలన అందరికి తెలియజేయడమేమ నగా నాచిన్న నాయనమ్మయగు గౌని వెంకట మ్మగారు వృద్ధాప్యమువచ్చి బుద్ధిస్థిరములేక యి తరులయొక్క దురాలోచనలకులోబడి, నాతోకల హించి, శాకవరములో అరగాజ వ. నెంబరుగల యిల్లు అప్రయోజనముగా దస్తు తెచ్చుటకును, దా న ధర్మ విక్రయమునకును, రహను బెట్టుటకును, ప్రయత్నించుచున్నది. అట్టి యిల్లు నా స్వాధీన ములోనే యున్నది. అట్టి ఆస్తికి ముఖ్యమైన మన మడను అయివున్నాను. యితరులు యెవరైనా తొందరపడి పైన వునహరించినప్రకారం ఆమో దించినయెడల యెంతమాత్రము చెల్లనేరదు. ప్ర కటనకు విరోధముగా నడచుకొనువారు నాశే న ష్టపడగలరు. అట్టివారికి నదరు ఆస్తిపై ఏలాటి హక్కు కలుగనేరదు.

శాకవరము. } గౌని వెంకటమ్మమనుమడు
డి॥ 10-10-1933. } గౌనిశివయ్య

శ్రీముఖనామసం॥ఆశ్వీజబ॥ ౭ మంగళవారము
చ॥ ౫ అజూర్ సన్ ౧౩౪౩.

గోలకొండ పత్రిక
శ్రీముఖనామ సం॥ ఆశ్వయుజ బ॥ ౯
గురువారము

మరల అదే కథయే!

"Look at that picture — and at this"
— Hamlet'

ఆ పటము ' — మఱి యీపటము "

నవ్వాబు జుల్ఖదర్జంగు బహాదరుగారు అఖిల రాష్ట్రీయోపాధ్యాయుల సభాధ్యక్ష పదవి నుండి తమ గంభీరోపన్యాసము నిచ్చుచు ముల్కీ సమస్యనుగూడ తమ యుపన్యాసములోనికి లాగి కొని తెచ్చినారు ఇది శ్రీ శ్రీ ప్రభువుగారి ఫర్మానాకెంతవరకు సరిపోవునో రెండు పటములను పోల్చిచూచికొనుటకై మా పాఠకులయెదుట నంచెదము

శ్రీ ప్రభువుగారి ఫర్మాను ఈప్రకారమున్నది

> ఇటీవల విద్యాశాఖవారు ౨౫౦ - ౩౦౦ వేతనముపై ఇద్దరిగైర్ ముల్కీలను నియమింప గోరిరి గైరు ముల్కీల నియామకము అనవసరము ఎందుకన యందలకొలది ఉస్మానియా మరియుతర విద్యాపీఠములలో విజయము గాంచిన ముల్కీలు ఉద్యోగమును గోరుచున్నారు అట్టివారి కుద్యోగము లిచ్చుట కష్టము అందుచే రాష్ట్రములో అశాంతి ప్రబలగలదు అట్టి యశాంతిని సకాలమున నిరోధించుట అవసరము అందుచే నీకమిటీ యీవిషయమును దృష్టియందుంచుకొని ప్రత్యేకశ్రేణీ అధికారులను నాచరించుకొనవలెను

ఇవి ఫర్మానాలోని వాక్యములు

ఇప్పుడు నవ్వాబు జుల్ఖదర్జంగు బహాదరుగారి యుపన్యాసములు నీ వాక్యములో బయలుదేరినవి

"మీకంటె తక్కువసమర్థులు మీస్థానముల నపహరించుచున్నారను కోపము సరియైనదే అయితే మీకు ఆదర్శముగా నుండతగిన సామర్థ్యముగల గైర్ ముల్కీలనులేకుండ చేయుటకు మీరు ప్రయత్నించుట మంచిపద్ధతిగాదు అట్లు చేయుటవలన మీస్థానములుకూడ స్థిరముగానుండజాలవు మీరు అజ్ఞానములో నున్నారు. కనుక మీకు కష్టము లున్నవి ఇదివరకంటె హైదరాబాదు యిప్పుడు ఎక్కువ ప్రసిద్ధమైనను, ఇచటి ముల్కీలలో సమర్థులు చాలయుండియున్నను, ఈ శాస్త్రీయులు పతరులతో అమిత తక్కువసంబంధము గలిగి బయటవారితో పోటిచేయుటకు ఎంతమాత్రము తగినవారుగా లేరు బయటిలోకము మన కవసరము మన అభివృద్ధియు, మనస్థితియు గూడ దానిపై ఆధారపడియున్నది. మీరిది గ్రహింపనిచో అంతకంటె ఎక్కువనష్టకము కల్గించువిధమున ఆవిషయము మీకుతోచునట్లు చేయబడును"

ఇందలి ముఖ్యాంశములివి

౧ మీకన్న (ముల్కీలకన్న) తక్కువవారు నియమింపబడిన మీరు నిరసింతురుగాక మీకన్న తెలివి తేటలుకలవారు నియమింపబడిన మీ నిరసనము సవ్యమైనదికాదు

౨ మీరు (ముల్కీలు) చీకటిలోనున్నారు మీరు ప్రపంచపుపోటీకి నిలువలేరు కావునమీ వృద్ధికై బయటవారితో నవసరమున్నది

ఇది వారివాక్యముల సారాంశము. అనగా యిక్కడ నియమింపబడిన బడవలసిన, గైరుముల్కీలు, తెలివితేటలుకలవారు ముల్కీలకు తెలివి తక్కువ. వారికబయటివారి సహాయములేకపోయిన వ్యర్థముగా చెడిపోవుదురు అనిదీని భావము.

ఇట్లునవ్వాబుగారు సెలవిచ్చినను వారియభిప్రాయములతో నేకీభవింపజాలనందులకు మేము దుఃఖించుచున్నాము మాకాధారము మాప్రియమైన యేలికయొక్క ఫర్మానే ఆపూజ్యమైనఫర్మానకు విరుద్ధముగా మేము అభిప్రాయమిచ్చువార మెన్నటికినిగాము మాసంగతి మాయేలికకు తెలియును మేము మా యేలికనెరుగుదుము మాయుభయులకు అన్యోన్యప్రీతి విశ్వాసములు కలవు మా మేలును వారుకోరుటసహజము వారి వాక్యపరిపాలనము చేయుటమావిధి కావునమా ప్రభువుగారి ఫర్మానునకు విరుద్ధముగా నభిప్రాయమిచ్చువారితో మేమేకీభవింపజాలము

మేము తెలివితక్కువవారమేయగుదుముగాక! మాకుమారాష్ట్రపుపదవులు ఇచ్చినమేము చేతనైనంతవరకు నిర్వహించుకొందుము ఒకప్పుడు నష్టము కలిగించిన కలిగింతుముగాక తర్వాతనైనను అనుభవముపొంది దివ్యముగా పనులజరుపుకొందుము పదిమందిని జంపనిది వైద్యుడుగాడు పదికేసులు నాశనముచేయనిది వకీలుగాడు తర్వాత ఇతడుదివ్యమైన హకీము అగును. అతడు రమ్యమైన వకీలుఅగును గైరుముల్కీలుకూడ పుట్టినవెంటనే ఫిరిస్తాలై రెక్కలతో నాకసమునుండి యూడిపడలేదుకదా! వారును మావంటివారే! సందేహములేదు.

ఇతరసంస్థానములలోని పరిస్థితులను జూతుము Mysore for Mysoreans మైసూరు మైసూరువారికే అను ధ్వని నాలుగుమూలల నిండిపోయినది మైసూరువారు తమవిద్యార్థుల నింగ్లాండు, జర్మనీ, అమెరికాసంటి దేశములకంపి కర్మాగారములందును, నితరసంస్థలందు తయారుచేయించి నియామకము చేయించినారు మనరాష్ట్రములో నెందుకు జేయరాదు ఇంకొక చిత్రముచూతుము. నిజముగా దేశీయగైర్ముల్కీలపైననే యాధారపడినట్టిన గైర్ముల్కీలులేని దేశములలో అంతయు అంధకార ప్రళయములోమునిగి యున్నదా? ఆదేశస్థులేమైన తమదేశమును వెలిగించినారాలేదా? నిజముగా గైర్ముల్కీలలో నంతటియుద్దీపనశక్తియుండిన వారిని మనబ్రిటిషువారు ఇంగ్లాండునకెందుకు పిలపించికొనరో, జర్మనీవారు ఎందుకు పిలువరో, ఆసిద్ధిల Dark Africa నిజముగా చీకటిగానుండు ఆఫ్రికాకెందుకు పిలిపించి వీరితో దేశమునెందుకు వెలిగింపరో, ఎవరికిని కాబట్టనివారు మనకేకాబట్టినారా? మాకువద్దండీ తమసహాయము తమకు (నవాబుబహద్దరు యారుజంగుగారికి వాక్యరీత్యా) షుక్రియా మరీమరీ షుక్రియా సలాము దయచేయండీ! అంతేకాదు కూడదు మేము మీకు తెలివియిచ్చేకోరకుండవలెను అని పట్టుపట్టుటయేలాకో? తెలివి అనువస్తువు గైరుముల్కీలు గుత్తకుతీసుకొన్నారా? కాపీరైటుచేసినారా సర్వస్వామ్య సంకలితము (all rights reserved) చేసినారా? యేమి!" మేమెరిగినంతవట్టు ప్రపంచములో నేదేశమందును మనరాష్ట్రములో జరిగినట్టి గైరుముల్కీల దండయాత్ర జరుగలేదు.

ప్రత్యేకపు శాఖలందు పరిశోధకులు మాకు కావలసివచ్చునని యొక వాదము బయలుదేరినది మనకు గైరుముల్కీలతో నవసరముకనబడదు. ఉస్మానియా విశ్వవిద్యాలయము సుమారు ౧౫ఏండ్లుగా లక్షలు కాదుకదా, నేటివరకు అయినఖర్చు లెక్కించిన, కోట్లురూపాయిలు అన్నచో దానివలన నేమిలాభము? ఈవిద్యాపీఠము తగిన పరిశోధకులను తయారుచేయకుండిన దీనినిమూసివేయుట లాభకరముకాదా? ఈపీఠమునకు కావలసిన బంగ్లాలను నిర్మించుటకై లక్షరూపాయీల వరకుఖర్చుపెట్ట కొందరుగొప్ప ఇంజనియర్లుప్రపంచమునుజుట్టివచ్చి మూడుకోట్లఅందాజా అంచనాపై బంగ్లాలనుగట్టుచున్నారే! అదంతయువ్యర్థమేనా? కావున మాయభిప్రాయమున నీయుస్మానియా విద్యాపీఠమును సరియైనమార్గమున నడిపిన తప్పక ఉత్తమఫలితములు లభించును పైగాప్రతి సంవత్సరము లక్షలు వ్యయముచేసి విద్యార్థులు ఇంగ్లాండునకుపోయి సనదులపొంది వచ్చుచున్నారు అక్కడికిని వారివలన మనకు లాభముకలుగకుండిన నప్పుడప్పుడు బయటివారిని పిలిపించివారి సలహాపొందవచ్చును ఇదిమనకు క్రొత్తదిగాదు. సర్ విశ్వేశ్వరయ్యగారి సలహాను మనప్రభుత్వమువారెన్నియో మారులు పొందియున్నారు. కాని వారిని జీతమిచ్చి నియమింపలేము ఈపద్ధతిపైననే మనమితరశాఖలందును సలహాపొందవచ్చును మాముల్కీలలోశక్తి నవాబుగారుచెప్పినట్లు దాగియున్నది నిప్పురుగప్పిన నగ్గిచందముగానున్నది.

" We have much
latent human ability here "

దాగియుండిన మానవశక్తి మనలోనున్నది. దానికివకాశమిచ్చువరకు అది ప్రకటితముకానేరదు కావుననే సాదీపంతు డిట్లన్నడో సెలవిచ్చెను

" తామర్దె సఖున్ నగుఫ్తబాషద్
ఐబోహునరష్ నెహుఫ్త బాషద్
హర్ బీషాగుమాన్ మబర్ కెఖాలీస్త
షాయద్ కె పిలంగ్ ఖుఫ్త బాషద్ "

అనగా " ఎంతవరకుమనుష్యుడు నోరుమూసుకొనియుండునో అంతవరకు వాని లోపములును కార్యశక్తియు (హునర్) దాగియుండును ఎట్లన ప్రతిపొదను (అడవిలోనిపొదను) ఉత్తదని తలపవలదు ఏమూలనేవిఱుతపులి దాగియున్నదో ఎవరికెరుక? "

సాదీమాటలు వ్యర్థపుమాటలన జెల్లునా? ముల్కీలకొరకు వాదు ప్రాయమేమకదా!!

——

స్వీ స్త!

స్త్రీ విద్య

(ఊ-౧-౭-౩౨ తరువాయి)

ఓ సుగుణవంతులారా!

ప్రపంచములో మంచిపెద్దలగుటయు ప్రతిమానవవ్యక్తికిని విధియైయున్నది. ఇట్లగుటకు తోడ్పడునది యే విజ్ఞానము. ఆట్టి విజ్ఞానమును సాధించుటకు విద్యయే మూలాధారము. కావున విజ్ఞానమును బడయుటకై ప్రతివ్యక్తియు విద్య నభ్యసించుట తప్పనిసరిమగును. "విద్యావిహీనః పశుః" యని యార్యులు వచించుచున్నారు. విద్యావిహీనుడొకవింత పశువుగ దలంపబడుచున్నాడు. సామాన్య పశువునకు నాలుగు పాదములుండును. విద్యావిహీనపశువునకు రెండుపాదములే యుండును. దీనినే యొకకవివరుడు "విద్య నేర్వనివాడు వింతపశువు" అని పాడుకొనినాడు.

అవివేకమున నూరేండ్లు జీవించుటకంటె విజ్ఞానముతో నొక నిమిషమాత్రము జీవించుట శ్రేయస్కరము. కాని విజ్ఞానముచే సద్విషయములందు కృషిసలుప నెంచువారలకెన్నియో విఘ్నములే తటస్థించుట కలియుగ సంవర్తనమున గ వ్వట్టుచున్నయది. అయినను ఘట్టి విఘ్నభూధరాళిని సెయొక్కి కార్య సాఫల్యమునొందుట ప్రపంచకమున నుత్తముల ధర్మమైయున్నది. "విఘ్నైర్ముహుర్ముహురపి ప్రతిహన్యమానాః ప్రారభ్య ముత్తమగుణాన్న పరిత్యజంతి" యని భర్తృహరి సెలవిచ్చియున్నాడు. ఇటులనే హూణభాషా పండితుడొక్కడు,

"The first time I studied the philosophy I found it very difficult

The second time I found it some thing difficult

The third time I found it no difficult"

అనియు, మరియొక విద్వాంసుడు,

Try try and try again, boys (then)
You will succeed one day, అనియు నుడివియున్నారు.

కావున నెంచిన్ని ఇడుమలతో విజ్ఞానధనము నార్జింపవలయును. విజ్ఞానమే మోక్షమునకు పట్టుగొమ్మ. "జ్ఞానవిహీనః సర్వమతేన, ముక్తిం నభజతి జన్మశతేన" అనగా జ్ఞానము లేనిచొ న్ని జన్మము లెత్తినను మోక్షము లేదని ఆదిశంకరులవారును చెప్పియున్నారు. సర్వ విషయమైన జ్ఞానార్జనమునకు మూలకారణమైన విద్యను వ్యక్తిభేదము లేక నభ్యసింపవలయును. కాని యేట్టి కారణముననో మన హిందూ స్త్రీలు విద్య నేర్చుటకు, శాస్త్రజ్ఞులు కొందరంగీకరించకున్నారు. చదువులు చదువుకొని బహిరంగస్థలములజేరి, ఉపన్యాసము లిచ్చుదురు ధనార్జనమును గావింతురా? ఎందులకు స్త్రీలకు విద్యయని పలుకుచున్నారు.

విద్య నభ్యసించుట కేవలము ధనార్జనమునకేయైనచో నేసుధపై నెందరు నిరక్షరకుక్షులు కుబేరులైయుండుట గాంచుటలేదు? సర్వ విద్యాధురంధరులగు కోవిదులెందరు దరిద్ర నారాయణులై తిరుగుటలేదు? కావున ధనార్జనమునకై విద్య నభ్యసించుట అవసరమను వాక్య మసమంజసము. విద్య విజ్ఞానమునకొఱకేగాని కేవలము ధనార్జనమునకుగాదు. అట్టి ధనాభిలాషచే విద్య నభ్యసించువారికిని దగదు.

ఇక్కాలమున విద్య నభ్యసించుటలో బాలురకన్న స్త్రీలు చాల వెనుకడుగువేసి యున్నారు. మనవారలు స్త్రీలకు స్వాతంత్ర్యమీయకుండుటయే దీనికి కారణము.

సుపూర్ణముగ విద్య నేర్చిన చాలమంది పెద్దలు సహితము తమతమ యువతుల యవివేకమును బాపుటకెంతయు సాహసింపజాలకున్నారు. పగురాడు మాటపాటలైయు ధనజల్లో నను వేమనగారివాక్యము ననుసరించి హాయనగ మూహమున జేరిన కోకిలాక్షుల భంగి సంకటముల పొందుచున్నారు. పూర్వాచార ప్రాంథులను వెరచుచున్నారు. తగువిజ్ఞానము కలిగినను వానిని వినియోగము సేయజాలకున్నారు. ఇట్టి విజ్ఞానమే స్త్రీలకు గలిగినయెడల, వారును దమపురుషులట్లుగానే, సంఘముల నెలకొల్పి తద్వారా మహోన్నతములయిన జ్ఞానరత్నములను వెన్నె దెత్తురని ఘంటాపథముగ జెప్పవచ్చును.

ఏద్విషయమునకైనను నభివృద్ధి గలుగవలెనన్న ముఖ్యముగ స్త్రీలనే కోరనియవలెను. అటులగాక వసంపతనమునకున్న మన స్త్రీలనింకను నంగద్రొక్కుట భావ్యమా? అభ్యున్నతులయిన స్త్రీలకేల స్వాతంత్ర్యమీయరాదు? ఎన్ని దినములయినను నిప్ప రాతుల కట్టుకొనుచు మూలమూలల నొదిగియుండవలసినదే? సత్సాంగత్యమొనరించి, సద్గ్రంథ మభ్యసించి, జ్ఞానము నార్జించి, స్వతంత్రించుటకిని, మెట్టినింటక పుట్టినింటక కీర్తి గటించుటనెంచుట నుష్పృహవదనమగునా? స్త్రీ సంగములపై పురుషుల కింతటి క్రౌర్యమేల?

విధివశంబుగ నేయువిధమేని, హెచ్చుమగవారలయినచో దానికి కారణము విద్యయేయగునా? పాదకాలంతన్నియు మూయవలసినదే? ఆక్కటా! ఎంతటియూహ! ఎంతటి దురాలోచన! ఛీ! ఎవ్వడో కొలజాతి నూతిలోబడి చచ్చినచో నాతూపమును పూడ్చవలయునా? ఎవతెకో శిరమున బుడిపె బుట్టినంతన శిరోజముల వపనమొనరించినచో నెల్ల స్త్రీలను బలవంతముగబట్టి తలలు గొరగవలసినదే? విద్య నభ్యసించిన యే వ్యక్తికో దుర్గుణము లబ్బినవని విద్యను నిరసించుటకంటె ఆవ్యక్తియొక్క సద్గుణములనెంచి, వానిని స్వీకరించుటకేల సమ్మతింపరు? అవివేకమున నింతకన్న నన్యమేమికలదు!

"యథాఖరశ్చందన భారవాహీ। భారస్య వేత్తా నతు చందనస్య। ఏవంహి శాస్త్రాణి బహూన్యధీత్య। సారంచ్య జానం ఖరవచ్చ వేత్తి" అనునట్లు ఖరముల్లు గంధపు చెక్కలను మోసుకొని పోయినను భారము మోయుటెంతో యంతేగాని చందనముయొక్క పరిమళము వానికి లేనియట్లు అనేక శాస్త్రములు చదివినను వినయ వివేకములులేని పండితులు నిష్ప్రయోజకులుగా నెంచబడుదురు. విద్యామాహాత్మ్య మెరుంగుడు!

ఉ. వాస్తవగోచర మాహాత్మ్య రమున్ సుఖపుష్టి సేయు స
త్కీర్తి ఘటించు విద్యయను దివ్యధనంబు తలార్చ కోటికిన్
బూర్తిగనిచ్చినన్ బెలుగు ; బొందయుగాంతమ
వేళనైన భూ
భర్తలు తద్ధనాధిపుల ; ప్పట్టనగర్వము మానుటొప్పగున్
(శ్రీ॥ హ)

గీ. విద్యకలనను దొలుత వినయముబ్బ
వినయమున సర్వగుణములు వెలయుచుండు
వానిచేతను పతిభక్తి పొందుకొనును
గాన వనసుందరులు విద్య నరయవలయు
(ఆ. స)

యనియు వచించియున్నారు. ఇంకను ౨౯-౧-౧౯౧౪ తేదీన భూపాల్ మహారాణి స్త్రీల మీటింగులో

.. Just now I only wish to say this' that the great qualities of the western nations, their expanding wealth and their swift progress in all the walks of life are all due to the women of those cuntries being well educated and to the training they impart to their children etc. etc.

అనియు, మరియొకరు,

'More rare than gold many times purified by fire a lea ned wife satisfies her husband's desire"

అనియు వక్కాణించిరి.

"హేతు గుణపతి విద్యా
క నిర్మల తర సాధు వినయము యువతీ
పతి సేవ భాగ్యవంతులు
త్రీ నెంచుము గానరాద శ్రీవరలక్ష్మీ"

యని శ్రీ వరలక్ష్మీ శతకమునందు చేర్చబడి యున్నది.

వినుడు భవభూతి "గుణాః పూజాస్థానం గుణిషు నచ లింగం నచవయః" అనగా గుణములు పూజనీయములుగాని లింగము, వయస్సుకాదని వచించెను. కావున గుణములనే ప్రాధాన్యములుగా నెంచవలయును, కాని సద్గుణములకిరిగ నప్పుడు విరవీగక, గర్వవిదూరులై యుండవలయును. విద్య నేర్చినవారలు దానిని తగుజాగరితగా నుపయోగించుకొనినచో నదియే సద్గుణముల నొసంగును. వినుడు

కం॥ జనకునకు విద్యయు వంశం
బును సుర్యకులపు మంబు బొనరించు, స
జ్జనులైన వారికడప వ
యును వినయము విదియె తెమ్ము సర్వసాధా"

యని బుధులు వివేకీకరించియున్నారు.

విద్య నేర్చినవారందరును సుగుణవంతులై యుండుననుటకు వీలులేదు. కాని యాయా ధనమునకు నసమానమగు విద్యకును వినయము తోడైయుండిననేగాని వన్నెకెక్కదు. వినయదూరుడగువాడు సర్వత్ర విసర్జింపబడును. ఇందులకు దృష్టాంతముగ,

"విద్యయా భూషితుండయి వెలయుచున్న
దోడరజ్ఞుపు నగుబామ దుర్జనుండు
చారుమాణిక్య భూషిత శిరమున
కలదు పన్నగము భయంకరము గాదె" యనిభర్తృహరి వివరించినాడు.

విద్యావంతుడగు భర్తకును విద్యావిహీనురాలయిన భార్యకును తుచ్ఛములైన యింద్రియ సుఖములయందు తప్ప మహోత్తరములయిన నీతి శాస్త్రీయ్యమలయందు నెంతమాత్రము నేకీభావముండదు. కావున నిట్టి మహాత్మ్యపూరితమగు విద్యను నిక్కాలమున సర్వవ్యక్తులును ముఖ్యముగ స్త్రీ లభ్యసింపవలయును. స్త్రీవిద్యా నిరసనోపాసకులందరు దమతమ యభిప్రాయములను మార్చుకొనవలయును.

సరస్వతీదేవి విద్యాధిపమున కధిష్ఠాన దేవతయైయుండ స్త్రీలు విద్య నేర్వదదని వచించువారలు పరిహాసాస్పదులగుటగాక మరేమికలదు! పూర్వకాలపు స్త్రీలు విద్య నభ్యసించి యుండలేదా! అవలోకింపుడు భోజరాజు రాజ్యపాలన మొనరించుచుండ నొక బ్రాహ్మణుని భార్యవచ్చి

"రథస్త్సైకం భుజగనమితా స్సప్త తురగా
నిరాలంబో మార్గశ్చరణవికల స్సారథిరపి

రవిర్వా శైత్యాం ప్రవిసత మహాగ్నిస్య నభసః
క్రియాసిద్ధిః సత్త్వే వసతి మహతాం నోపకరణే"
యనియు (బాహ్యా బలి) కోసెదవచ్చి

నవకాపోప్పించినాప్య మనుకర ముమావ న్ప అద్భుతాం
ద గాంలో సౌబా సు వ్యాకం జనాహ్మా పావుకః
స్వయం వైశో ప్రపృకల మనవంద్యా మలయాః
క్రియాసిద్ధి సత్త్వే వసతి మహతాం నోపకరణే"

యను శ్లోకములు చదివియుండిరని పూర్వాచారులు కలిన చెలియుచున్నది. ద్విజులగు స్త్రీలు గాక యితర కుల స్త్రీలును విద్య నభ్యసించినట్లు బోధపడుచున్నది. భోజమహారాజు కాలమునసే యమ్మంటిమ కాంతయొక్కతె ..రాజన్ సంద్రదం సమాలోక్య ద్వారంతు భూతలవాసకమ్, గత్వా క్షేమంమి నష్ట నక్షత్రాణ్యంత్యే సాగరా" యని నాటకమునట జరిగించిమించెను. ఇటులనే శ్రీకృష్ణదేవరాయల కాలమునసే మొల్లయను స్త్రీ రామాయణమును రచియించెను. ఆమ్యత కాలమునను ..మొల్ల రామాయణ మను పేర బరగుచున్నయది. ఇట్టి యువతులెందరో విద్యనభ్యసించి, దానికి చిన్నె బెట్టుకొనుచు, రమావల్లభుని కీర్తిని గడించి ..సర్వ పాపవినాశ కారణమిదం కిలం పర భూమిషు" యను కాళిదాస మహాకవిమొక్క వాక్యము ననుసరించి సర్వజనములును శీలము కాపాడవలయును. చిత్తశుద్ధిచే నవలోకించుము. ఏయువాల్య మగునకిచే సావిత్రీదేవి తన భర్తను గని బ్రతికించుకొనినదో, యోపవిత్రవంతమగు సుగుణముచే దమయంతీదేవి కిరాతుని భస్మము గావించినదో, యేకీర్తి దాయకమగు శక్తిచే సీతాదేవి యగ్ని జల్లార్చినదో, యేమహిమచే అనసూయాదేవి త్రిమూర్తులను బాలురగ నొనర్చి యుక్కికినగలరు బిక్షమొసంగినదో, యేసుగుణసంపన్నతచే సావిత్రి నిత్యశ్రీయగు యముని గమును, లక్ష్మీదేవి విష్ణుమూర్తి వక్షస్థలమును సంపాదించగలిగిరో, యట్టిశీలము ప్రతియువతియు సంపాదించ గలిగినచో, ఇట్టి ఘోరకార్యమైనను కర్తవ్యము నెరవేర్చుటకు సందియము లేదు. మన మెక్కువుగ గుట్టెపెట్టుచున్న దేవ్రసి సంపర్కింపజేసిచిరమోని, మొట్టులనెక్క పైకివేయగలమను నాశము గాను పించదు. అటులనే ఇహలోకమున్నూ సౌఖ్యప్రాప్తి కలుగుటయు గష్టతరము. అవి రెండును జేకూర్పు అనుష్ఠానములు చేయుటకు మొదట గొన్ని సాధనముల కెక్కబోకవలయును. అటు పిమ్మట వానిని బొందవలెను. అట్టిసాధనము లెవ్వియన:

విద్యవలనను వినయంబు! వినయమునను
బనరయుం పాత్రత పాత్రత! కలనఘనము
ధనమువలనను ధర్మంబు! దానివలన
నైహికాముష్మిక సుఖంబు లందునరుఁడు!

కావున స్త్రీలును విద్య నభ్యసించుటయం దాసక్తియాసక్తి కలవారై యుండవలెను. ప్రపంచకళ్యాణాభ్యుదయోన్నతికి వారల సాయ మవసరము. నేజెప్పెడి వాక్యములందు సత్యాసత్యములు తెలియగ శక్తిగల దరులెందరో యిచ్చోట గూర్చొనియున్నారు. వీరందరును సేకరుసక్కటి స్త్రీ విద్యాభ్యుదయమునకై తోడ్పడగట్టుకొని కృషిసల్పి యా చంద్రతారార్కము కీర్తి వెలయుదురు గాక! యని కోరుచున్నాను." అని యుపన్యసించి సభ్యులందరు మిమ్మ శిరసావహింతుమని జయజయధ్వానములు సలిపి వందనములిడిరి. అంత పూర్వపరిచితులగు దామోదరరావుగారు తమయింటికి నన్నుదీసుకొని పోయి గా సభ్యుల చే కలవుగైకొని వారివెంట వెడలితిని. మేమిల్లుసేరిన కొలదికి పటిక రావుగారిభార్య త్వరితముగ వంటవండి .. తనుమర్యాదతో నాతిథ్యమొసంగెను. ఈయుత్సాలిక్రింపటి జ్ఞానమైటులెవ్వ రాయను నాశ్చర్యము నాకు గలిగెను. అదినమున దామోదరరావుగారి ముఖవిలాసము మెండాయెను. చింతాన్వితభావ మెరటను గానరాకుండు నేను వారినిపిలిచి ..నేను కమంగను సంతస మొందుచున్నారేల?" యని యడుగ తమపంటి పూజ్యులు మా స్వల్పయాతిథ్య మంగీకరించినందులకే సంతసించుచున్నాను. నేటితో నాకష్టము లీడేరినవి ధన్యుడను. నేయిస్త్రము లెత్తినను తమయనాల్యమగు బుద్ధిని దెప్పుకొనజాలను. నాయందు దయయుంచి న్యాయస్థానమున నాపియిచ్చిన తీరుచెప్పుపల కొగితమును రద్దుపరచుటకు గాను నేనే యత్నించెదను. అసలుకి నాకును నమితానందము కలిగినది కాని న్యాయస్థానమున నప్పుడేకొట్టి శిక్షించగలనని దామోదరరావుగారి సెలుగ ..నాభార్య తనశరీరముపైగల నగలన్నిదివి యిచ్చి యప్పుడీర్చునని బ్రతిమలినది. కాని కొంతకాలమునకు నాకుంతడప్పు బండిలో వెసెలి బుద్ధితుడిప్పి కాపాడుమనిరి. అంత నేనును మంచిదిమంచిదని యాదేదినమున న్యాయస్థానమునను దామోదరరావుగారిని దోడ్కొనిపోయి బుద్ధిముక్తత గలుగజేసితిని. న్యాయాధికారియు చాల సంతసించి ..కారాగారవాస శిక్ష ననుభవింప్పు" మని నిర్ణయించినమున నేను బలికినందులకు క్షమింపుడని దామోదరరావు గారితో బలికెను. తుదకు సంతసమున నిరాపురము రైలుస్టేషనుకువచ్చి,

స్టేషను ఫలకముండుటచే స్టేషనులో బల్లపై గూర్చొని ..రోగ లేటుల వచ్చిన దని యడుగ! నేడి తిరుగుబండ్లపై మంచపముననకు వచ్చి, రాగనాస్కల నన్నిటివిని, పారయు గ్రహించినది సాతో లు భోజనానంతరము నాపాదములపై గ్రాలి నినుకొను పలికి తప్పులనన్నిటి మన్నించిది నా నమస్కారముల గొనుము అదినేకముచే దనుకిక్కటులు సంభవించినను, కష్టకాలము లీర్చుకొనసోవుచున్నను బుద్ధిమునుమిమ్ము నాయాచరణము లను నియమించెను. సత్యము తెలిసినది కాని వీరినిగైకొని బుద్ధిముక్తులుగ జేయ ప్రతిపత్తి. నేడేదినమున జరిగిన సద్విషయమునిటులని పెంపొందెను. ఇంతలో రైలు గంటమ్రోగ దామోదరరావుగారూ! నేను బాలదూరము పోవలసియున్నది యు మిమ్ముల విడలబోజాలక నేటివర కాగితిని నాకత్యవసరము పనియున్నది. నే బండి వచ్చెను. నా కు గొల నష్టము సంభవించునని దామోదరరావుగారు నాచరణద్వయముపై (వాలి) నమస్కరించి ..మా బుద్ధిమును దీర్చుకొనజాల ననుచుండగ రైలుబండి స్టేషనుకేత యాగి నేను బండిలోని కెక్కితిని. దామోదరరావుగారు రెక్కలవల ననబండి వచ్చుటకు వ్యవధియున్నందున స్టేషనులో నాగుచు క్రిందటిదినమున నేను వ్యయపరచిన భోజనపు ఖర్చులను, రైలు ఖర్చులను లెక్కజూచి, యొక పొట్లముగట్టి నామీద పడవైచిరి. ఇంతలో బండి వడిరడిగ బయిగి మొదలిడెను అప్పుడు నాచెంత నొక బాలికనిలువబడి ..బాబూ! చదువుకొనుచున్నాను, పాఠములను నెమ్మిలేను, భీదదానిగాన యేయిటాచనాపొట్లమా బాలికచేత నిడితిని. బాలికయు సంతసమున నం దనమాచరించి పొట్లమును గైకొని రైలుప్రయాణీకుల యాచించుచు నడచెను. ఇటుల రాత్రి పన్నెండుగంటలు కొట్టు వరకు బండిదిగి. బసకేగి యలసటదీర్చుకొని, జరిగిన సమాచారమును సోదర సోదరీ లోకమునకు విశదీకరింప నతాస హాముతో వచ్చితిని!

ఇంతవరకును శ్రమగలుగజేసిన యీ సోదరిసోదర సన్నింతురుగాక! శలవు!

ఇట్లు
వినయ పరిశోధకుడు
(సోదరుడు)


ఇప్పుడే వెలువడినది! త్వరపడుడు!

శిశురక్షణ

కొలదిప్రతులుమాత్రమేయున్నవి

ద్వితీయాంధ్ర మహిళా మహా సభాధ్యక్షురాలగు టి. వరలక్ష్మమ్మగారిచే రచింపబడినది. బిడ్డలనుగనిన ప్రతితల్లియును తండ్రియును పఠింపదగిన గ్రంథము. వెలస్వల్పము. ౧౦౬ పేజీలకు ౦—౧౨—౦ మాత్రమే.

వెంటనే ఆర్డరు పంపుడు.
గోలకొండపత్రికా కార్యాలయము
తూప్రబజారు హైదరాబాదు



విత్తనములు

వర్ష చలికాలముల కొఱకు నమ్మకమైన విత్తనములు అమ్మబడును. తొందరగా ఆర్డరులు పంపుడు. తోటలువేయు విషయమున సలహా ఉచితముగా యివ్వబడును.

ఎం. ఆర్. సిద్ధరామయ్య
తోటవ్యవసాయ నిపుణుడు.
మాజిహార్టికల్చరల్ సర్వేఆఫిసర్ సర్కా-రెఆలి
ది పాయొనీర్ హార్టికల్చరల్ యినిస్టిట్యూట్
౧౧౬, రెసిడెన్సిరోడ్డు హైదరాబాద్

దీపావళి అమ్మకము తగ్గింపు ధరలు

ప్రతి ౫—౦—౦ కు ఖరీదుకు ఒక బహుమతిటిక్కెట్టు ఇవ్వబడును

బహుమతుల వివరము

౩౧ విలువగల వస్తువులు బహుమతి ఇవ్వబడును

౧౬ అక్టో ౧౭ నుండి ౧౩ అక్టో ౨౩ వరకు

౧. హార్ చానకొరు చాయ జరీచీర
౨. కీతాజ్ పూలు జరీచీర
౩. బనారసు జరీచీర
౪. ఖమసాయము జరీచీర
౫. అరివార జట్టు జరీచీర
౬. ఆర జరీచీర
౭. కొముదాని జరీచీర
౮. భూపిగి జరీచీర
౯. నమనా చీర
౧౦. అద్దపష్ఠ్ సిలుకుచీర
౧౧. పూలదారు జారు బుట్టుచీర
౧౨. జర పైజామా కముఖాబు ౧/౩
౧౩. బోపట్టు బనారసి జరీ
౧౪. కిమ్ఖాబు ఒక తాను షేర్వాణిబట్ట
౧౫. జామదార్ డోరియాచారిక షేర్వాణిలకు
౧౬. షైవ్రము ఒక షేర్వాణికి
౧౭. ఎరుపు
౧౮. కొత్తరకము
౧౯. సిలుకు
౨౦. జరీయాస్ప్లాత్ ఒక తాను
౨౧. ఆరిలిషు పిరకోయి ఒకతాను
౨౨. జరీ బనారసి అమ్మగ
౨౩. బనారసి బూటువారు రుమాలు
౨౪. బనారసి జరీగుడ్డ
౨౫. అవ్వురసుఖాజరీ శాలువ
౨౬. పాదా శాలువ ౧
౨౭. ఖాలీచా మఖమల్ ౧
౨౮. వాలువుప్రూపు ౧
౨౯. శ్వాకాకట ౧
౩౦. నూలుని ఖానతి అరటిపిసలి సిలుకు
౩౧. షతరంజి ౧

ఆర్. ఆర్. గోపాల్ బట్టల దుకాణము. అల్లాపుద్దీన్ బిల్డింగు పత్తర్ గట్టి హైదరాబాదు
టెలిఫోను నం. ౫౭౬.
ప్రొప్రయిటర్

సక్కూబాయి ప్రదర్శనము

యల్ శంకరనారాయణరావుగారు యం ఎ

తొలిపలుకు

(౧) మొన్న నేనొకమాటల సందర్భములో ఒక స్నేహితుడు నీవు సక్కూబాయి నాటకము చూచావా యని ప్రశ్నించాడు నేను లేదన్నాను. అయితే నిజమైన సంగీతం అన్నింటి వినాలంటే నాటకంలోని విశేషమేమి చెప్పడి గాని అది సామాన్యమైనది కాదన్నాడు అందులో చదరి రావు సంగీతం ఆడుతూ ఉంటే కని విని ఆనందించవలసినది గాని అసంగీతం ఆహార్యాదికం ఆ అభినయం చెప్పవలనికాదన్నాడు ఇంతమించి ఏదో భోరణిలో పలికించాడు ఇదివరలో మా వారగా విన్నాను ఒక్కొక్కరు నాటకాన్ని పదిమార్లు చూచారట అయినా తనివితీరక ఇంకా చూడాలనే అభిలాష ఉండేదట ఇదేమిటి ఎచ్చిఅంటే ఒక్కసారి ఆ ప్రదర్శనం చూచిన తర్వాత నాకుకూడా అదే ఎచ్చి పుడుతుందని నొక్కి చెప్పాడు నామిత్రుడు నిజమైన అభినయకళ ప్రోత్సాహం ఉంటేనేగాని కేవలము సంగీతం — వేషాలు రాగాలు పాటలవాయి వలన నాకు అంతు కలుగదని నేను చెప్పాను అదిమాత్రమే కాక వీరి మించిన సుగుణాలింకొన్ని ఉన్నాయని అందువలనే ఆ నాటకం ప్రత్యక్షంగా చూడాలని నాస్నేహితుడు అనేక సార్లు చెప్పగా సరేయని ఒప్పుకున్నాను

నాటకపు ఏర్పాట్లు

(౨) శనివారంనాడు సుమారు రాత్రి ౯ గంటలకు టిక్కెట్లకోసం పోయాను రేటువివరం చూస్తే కంపెనీవారి ఆశకు అంతులేనట్లు తోచింది మొన్ననే సికిందరాబాదులో రూ ౩౧ లకు లభించిన సోఫా సీటు రూ ౪౧ అయింది బాక్సుకుర్చీలకు కొంత పొరపడి మొదటిరకమని రూ [illegible] ఇట్లా కాని వారికి సంబర్లు ఏర్పాటని మీదాలోను మీదరమంతె సీరస్రావ మీరలోపకొక చేరి కట్టుకొంటున్నారు స్త్రీలకు చక్కని ఏర్పాట్లు పడకోరం ముందు తాఫాలు కుర్చీలు వెంచీలు వేసి వానిపైన అధిక తరగతివారిని క్రింద కూర్చోమన్నారు వారికి కుర్చీలు బెంచీలు మీదకూర్చున్నవారి వీపులు కాళ్ళతప్ప ఏమీ కనపడవు పైకను రాబట్టటలో చూపిన ఆసక్తి లోపలగోవం ఉంటూడ కంపెనీవారు ప్రేక్షకుల సుఖముయొక్క చూపలేదు నా ప్రక్కనున్న మరొక ముసలాయన [illegible] తెలుగు నాటకం కంపెనీలు నిరంతరాయంగా ఇంతే వారికి ప్రేక్షకుల ఆనందం మెప్పుతో లెక్కలేదు డబ్బేప్రధానం [illegible] భాషలో మీబుడుర్యాదకూడా కొంతవరకు చూపారా అనే తునక అవచ్చిన పెద్దమనుష్యుల కొరకైనా మెప్పేది అంటే వేషం అన్నాడు సామాన్యమైన చిరునవ్వు నవ్వుకున్నాను కాని ఆతని విమర్శ సత్యమైయుండుటవల్ల తలవంచుకొని కూర్చోవలసివచ్చింది ప్రేక్షకుల సుఖమును విషయంలో [illegible] చూపిన నిర్లక్ష్యంవల్ల నాటకము ఆరంభమయిన సుమారు గంటవరకు రంగమునీదాడి పాటగాని మాటగాని వినబడలేదు నలిగి పోయిన పిల్లల యేడ్పులు, ఏమీ కనబడక పోవుటచేత గుంజాటను అస్పష్టమైన మాటలు చికాకుజెందినసుగవారి అప్పులతో నాటకం పాడయింది తుదకు మధ్యలో పది నిమిషాలవరకు గంధర్వగోష్ఠము నేచి ఒక్కపోలీసుని క్రిందితరగతివారందరు లేచి కుర్చీలాక్రమించుకున్నారు గోలమాన్పడానికి ఒక్క పోలీసువాడుగాని నాటకం అధికారిగాని లేకుండెను అంకములుదినసుగ గలిగిన ఇక మీదటయినా కంపెనీవారు ఈ విషయాలగూర్చి శ్రద్ధవహించి మంచి ఏర్పాటును చేయించి ప్రేక్షకుల తెలివైనసహాయాన్ని పొందుతారని నమ్ముచున్నాను

నాటకము

ఇక నాటకం గురించి నాలుగుమాటలు చెప్పవలసి ఉంది మొత్తంమీద దీని రచనావిధానమంత బాగుంగాలేదు ఇది స్వతంత్ర రచన కాదు సక్కూబాయిచరిత్ర కొంత దీనితో బాటు పరకథకూడ ఒడ్డుబడియున్నది అది విహారకథమును అధికారము సగోను జమునాబాయి చరిత్ర నాటకములో కథ పంపన ప్రాకృతితో సరిసమానముగా వ్రాయబడి యున్నది జీవమున నాటకముయొక్క పడక ఆపునకు ముఖ్యమైనది ఎగురినిచే ఉపయోగించింది అదికాక గ్రంథకర్త నాటకాంతమున సరసవేషములేని సక్కూబాయి కోపాల కోరిక కొరతలు, స్త్రీల స్వాతంత్ర్యం చర్చ పెట్టి నాటక మాడించారు ఈ ఆసందర్భంగా నుంచి చూచినప్పుడు మొన్న బాగుండేది సక్కూబాయి ఒక స్వతంత్రకాలపు ఆంధ్రదేశపు సతీ లక్షణాలు

దురంగనిబములు భద్రాద్రిరామ నె కొల్చినాట పాడియుం టె ఎక్కువ మంజ గా ఉ డేది మఖియుకొలను జాతి వేషము ము [illegible] వర్ణనానికి గలుగు చిక్కులు తప్పేవి

ప్రదర్శనం సక్కుబాయి వేషము

[illegible] ప్రదర్శనంగురించి చెబుతాను ఈ నాటకం లో ని ముఖ్యపాత్ర సక్కుబాయి యొక్క [illegible] రంగంలో ప్ర [illegible] కాని చూచినవెంటనే అకర్షించిన ఈపాత్ర [illegible] వేషములో [illegible] లో [illegible] [illegible] మహారాష్ట్ర వనిత చీరె కట్టులోని [illegible] వేలేదు [illegible] నని ఇక్కట్టు [illegible] చీర [illegible] తుమున్న తెల్లనిద్రాయను [illegible] వెగటు [illegible] చీర [illegible] ముచ్చటలూను మరాఠావారి కేశపాశాని [illegible] తో [illegible] [illegible] [illegible] శ్రద్ధ లేకపోవడం [illegible] కొన లా [illegible] ఈ కొంచెము వలన పాత్ర మనస్సుకు హత్తుకో లేకపోయింది.

[illegible] పాట — [illegible] — ఉండె ను స్త్రీలగా [illegible] కంఠ స్పష్టమైన [illegible] ఉండబోవు [illegible] మాధుర్య [illegible] పాట గతులు హిందూస్థాని [illegible] [illegible] సంగీతములతో [illegible] మండెను [illegible] ఒక్కొక్క [illegible] [illegible] కృతముయిగ [illegible] మాధుర్యాని [illegible] కలిగిం [illegible] గాత్రం [illegible] [illegible] [illegible] తప్పు [illegible] [illegible] క్షమయింది

అభినయము

[illegible] గారికి స్త్రీలకు [illegible] శారీర శోభ ఉంది మధురమై గాత్రం [illegible] ముద్దుగొల్పె [illegible] పల్చరుస మోముతీరు కలవు కండ్లు [illegible] కాని [illegible] [illegible] [illegible] రూపుతో రావు వారికి [illegible] విసయముతో [illegible] వర్ణన గలను [illegible] నాటకంలో బాగానే వ్యక్తమయినాయి కాని సక్కుకుగల భక్తి [illegible] గాని [illegible] [illegible] [illegible] [illegible] లేదు రంగమున అత్తగారి [illegible] ప్రకట [illegible] [illegible] సక్కుయొక్క [illegible] [illegible] [illegible] కరిగింప లేకపోయెను [illegible] [illegible] లేకపోయెను భక్తి ప్రేమ [illegible] [illegible] [illegible] పాత్రము [illegible] [illegible]

[illegible] [illegible] [illegible] చెయువలసి యున్నది వారు తమ [illegible] [illegible] [illegible] [illegible] ముఖ్యంగా [illegible] తలలో [illegible] [illegible] [illegible] పాట [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] నాటక [illegible] [illegible]

సక్కుబాయి అత్తగారు

ఈపాత్ర చాలా [illegible] దగిన [illegible] [illegible] లో ఈమెక్కడ [illegible] పాత్రాలు వేశ్చారో [illegible] ఆవేషము [illegible] [illegible] [illegible] చాల [illegible] [illegible] ఉండెను కాని [illegible] అవస [illegible] అభినయం [illegible] [illegible] తుది రంగాలలో [illegible] [illegible] చాల అసందర్భం కాని మొత్తంమీద ఈపాత్ర [illegible] [illegible] [illegible] [illegible] [illegible] మాల దోషు గలిగి —

సక్కుబాయి భర్త

ఈపాత్రపోషణ బాగుగ నిర్వహింపబడింది సక్కుబాయిభర్త [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఈ గుణాలు గల [illegible] [illegible] [illegible] రెండుపాటలు [illegible] యుండే యింకా బాగుండేది

తదితరపాత్రలు

[illegible] పాట రంగంమీద [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

జమునాబాయిగారు వారి [illegible] కట్టులోను [illegible] శుద్ధమైన ఆంధ్రులమూక మహారాష్ట్ర దేశంలో సక్కుకాలంలో యీ తెలుగుమూక ఎక్కడినుండి వచ్చిందో తెలియదు తర్వాత భాగాలలోనైన వీరందరు ఎట్లు ఎప్పుడు సక్కుబాయి భక్తులుగ మారినారో [illegible] ఆయినా నాటకంలోని హాస్యానికి చాలామట్టుకు [illegible] కారకులని చెప్పవలసిఉంది

కృష్ణునిపాత్ర ధరించి మహాశయుడు అభినయము అవసరమని తలచలేదు [illegible] పాట [illegible] పాటకూడ గొంతుకచించుకొని పాడితే [illegible] వెలిగిపోతుంది [illegible] [illegible] పాటలోను [illegible] [illegible] [illegible] [illegible] [illegible] మాత్రము చూడలేదు

ముగింపు

ఈప్రదర్శనంలో ముఖ్యంగా [illegible] విషయమేమిటంటే [illegible] పాత్రలు [illegible] ముఖ్యపాత్రలకంటెను సమర్థ నటులలేరు [illegible] ఒకరిద్దరు సుప్రసిద్ధనటులుండి, తదితర పాత్రలను [illegible] నిలిపి నాటకమాడటం మనలో [illegible] [illegible] పరిస్థితులలో [illegible] సమ్మేళన [illegible] యీ [illegible] [illegible] ఇదికాక ఇతర నాటకాలలోని స్త్రీపాత్రలకు [illegible] [illegible] స్త్రీపాత్రలు [illegible] [illegible] ఉన్నారు ఇది సంతోషించదగిన రెండవ విషయము

[illegible] [illegible] ముఖ్యంగా [illegible] [illegible] పాత్రల [illegible] [illegible] [illegible] [illegible] పోవుట వారు ప్రదర్శనాన్ని విజయవంతంగాజేసి ప్రేక్షకుల [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ప్రదర్శనంనా సామర్థ్యానికి తగినంతరకి [illegible] ఇట్టి [illegible] [illegible] నాటకమే [illegible] [illegible] [illegible] [illegible] నటునికి [illegible] అభినయము [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] రంగముకూడ అభివృద్ధి జెందజాలదు

—

వచ్చియున్నారు వచ్చియున్నారు

శ్రీ దుర్గాజి

జ్యోతిష పండిత్ రామఅవతార్ జేపూరు [illegible] [illegible] వచ్చియున్నారు [illegible] [illegible] [illegible] యుండదగినమాట [illegible] [illegible] [illegible] [illegible] విగణితము [illegible] దొరకినది [illegible] కలుసుకొనవలెను విలాసము — [illegible] [illegible] ధర్మశాల [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] హైద్రాబాదు హాస్పటల్ ఎదుట.

గ్రంథస్వీకారము

రహబరెదక్కన్ సంవత్సరాది సంచిక

హైదరాబాదు [illegible]

ఆజర్ నెల ప్రారంభము [illegible] [illegible] మా సమకాలికులగు రహబరెదక్కన్ దినపత్రిక వారు తమ సంవత్సరాది సంచికను ప్రకటించినారు ఇది సర్వాంగ సుందరముగా నున్నది ఇందు మహారాజా సర్ కిషన్ప్రసాదు బహద్దరువారివ్యాసమును దీవాన్ బహాదూర్ నాయుముగారి యొక్కయు [illegible] [illegible] మల్లారి మోజీగారియొక్కయు [illegible] జత్ ఖాన్ [illegible] నిజాముగారియొక్కయు ఇంకను నితర సుప్రసిద్ధుల యొక్కయు వ్యాసములు కలవు. నజమ్ [పద్యములును] కలవు చిన్నికథలు కలవు సాంఘిక రాజకీయ వ్యాసములు కలవు. తుర్కీదేశ [illegible] లో అంకారా చిత్రములును బరారు చిత్రములును పెక్కుగలవు త్రివర్ణ చిత్రములలో నిజాంప్రభువువారి చిత్రము చాల సుందరముగా నున్నది హైదరాబాదు [illegible] [illegible] [illegible] చిత్రకారుడయిన [illegible] అబ్దుల్ [illegible] గారిచే చిత్రింపబడిన [illegible] [illegible] వర్ణపటములలో నొకటి ఆయిల్ కాంటర్ వాటర్ కలర్ చిత్రములును గలవు అందొకటి [illegible] రెండవది [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఈ కంసలిదాని [illegible] విజయనగరము చక్రవర్తులు దక్కనీ సుల్తానులతో యుద్ధము చేసి [illegible] రెండును చాల సుందరముగానున్నవి [illegible] [illegible] దాని పటములో బ్రాహ్మణుడు [illegible] [illegible] [illegible] చూచినవెంటనే [illegible] [illegible] జాతి వారని గుర్తించునట్లుగా చిత్రింపబడినారు ఇంటిలో నొకమూలన ఈశ్వరుని విగ్రహమున్నది [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] గుర్తింపవచ్చే యీవిధముగా చిత్రించగలరు [illegible] [illegible] [illegible] మేమభినందించుచున్నాము ఈసంచిక అనేక విషయములను చర్చించియున్నది ప్రతి [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

ది సెంట్రిల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడు

మూలధనము	రూ ౩ ౩౬,౮౯,౦౦౦
వసూలయిన	౧ ౬౮ ౦౦ ౦౦౦
రిజర్వు	౭౦ ౦౦ ౦౦౦

భీమా పద్ధతి

సెంట్రల్ బ్యాంకు సేవింగ్సు బ్యాంకులో డబ్బు దాచిపెట్టువారి ఉపయోగార్థమై మేము ౩ కు రూ ౧౦౦ రూ ౨౦-౦ అంతతగ్గు మొత్తప్రమియమ లతో రూ ౫౦౦లు రూ ౧౦౦౦ర విలువగల పాలసీలను క్రమముగా యివ్వగలము.

చెక్కులద్వారా సేవింగ్సు బ్యాంకులెక్కలనుండి తీసికొనబడుట

మా కస్టమర్లయొక్క అనుకూలమునకై క్రొత్త సేవింగ్సు బ్యాంకును ప్రవేశపెట్టినాము. అందుంచి డబ్బును చెక్కులద్వారా తీసికొనవచ్చును.

వివరములకు **ది సెంట్రిల్ బ్యాంక్ ఆఫ్ యిండియా** కు వ్రాయుడు.

రెసిడెన్సిరోడ్డు, హైదా్రబాదు (దక్కన్) జేమ్సుస్ట్రీటు, సికిందా్రబాదు (దక్కన్)

టెలిగ్రాములు:— (Singhvee) టెలిఫోను నెం. ౨౪

G. Raghunathmull Banker

జి. రఘునాథ్మల్, బ్యాంకర్

హైదరాబాదు— దక్కన్

మిసర్సు ధామస్ కుక్ అండ్ సన్ బ్యాంకర్సు, లిమిటెడ్,

వారికి

హైదరాబాదులో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపును.

అన్ని విధములైన వడ్డీవ్యాపారమునరకు, మావ్యాపారమును చేయును.

స్వతంత్రము పొందుటకు



ఉద్యోగపు దాస్యమునుండియు, నిరుద్యోగపు విచారమునుండియు

స్వతంత్రత పొందుటకు

స్టార్ ఏజన్సీ తీసికొనుడు

1. జీవితము లెక్క ఘించి పోషణ	4. స్వతంత్రోద్యోగము
2. పారంపర వేతనము	5. అందరికి ఉపయోగపడు పద్ధతులు
3. ప్రావిడెంటు ఫండు లాభములు	6. మీ జయమునకు కావలసిన వసతులు

మా విజయము స్థిరము

ఏలనవగా:— మా పట్టాలు రద్దుకానేరవు.
అశక్తత లాభములు ప్రతి పట్టాకును గలవు.
స్వల్పసొమ్ము హెచ్చుగ చెల్లించిన, ఆకస్మికప్రమాదములవలనిలాభములుగలవు.
మా నిశ్చలత్వము నిస్సందేహము.
పాలసీలు హాలీనాణెములో నివ్వబడును.

వివరములకు

ది స్టార్ ఆఫ్ ఇండియా ఐ. & జి. అషూరెన్సుకంపెనీ లిమిటెడ్

(మదరాసు)

బ్రాంచి: హనుమకొండ.

ఆతంకనిగ్రహ మాత్రలు

ఇప్పటి బలవర్ధకౌషధములలోకెల్ల శ్రేష్ఠము

ఈమాత్రలు

ఆజీర్ణరోగము ను పోగొట్టును
...గము న శక్తి మ్చును
జఠరాగ్నికి పుష్టినిచ్చును
రక్తమును శుద్ధిజేసి వృద్ధిజేయును
...మును వృద్ధిజేయును
ప్రాణమునకు నూతనోత్తేజము నిచ్చును.
ఇంకను అనేక లాభములు గలవి.

౩౨ మాత్రలుగల డబ్బా ౧కి వెల ౧-౦-౦

ఇతర వివరములకు మేము ఉచితముగా తపాలా ఖర్చులు మీతో తగులకుండ పంపగలచిన్న పుస్తకమును

కామశాస్త్రము

చదువుడు

ఆతంకనిగ్రహఫార్మసి,

26 బ్రాడ్వే మద్రాసు.

శ్రీకృష్ణా సోపు ఫ్యాక్టరి

నిజాం సబ్బు

నిజాంసబ్బు పైనవ్రాసిన ఫ్యాక్టరీలో స్వదేశీయులచే తయారగుచున్నది. ఈసబ్బు వస్త్రములు, పట్టువస్త్రములు ఒళ్లుమొదలగువాటికివాడిన మురికినిశుభ్రపరచి మంచి సువాసన నిచ్చును. శరీరమునకు రాచినయెడల రోమకూపములలోనుండు మురికినితీసి శరీరమునకు కాంతినిచ్చి సౌందర్యము నిచ్చును. ఈసబ్బు ప్రతిగృహమందు నుండదగినది. సుప్రసిద్ధమైన మా నిజాం సబ్బు నిజాంరాష్ట్రమందును, బరారు దేశమందును చాలా వాడబడుచున్నది. మాఫ్యాక్టరీలో తయారగుసబ్బు బీదసాదల సౌకర్యముకొరకు సరసమైన ధరలకు అమ్మబడుచున్నది. నిజాం సబ్బులో ఎవ్విధమైన కొవ్వును చేరలేదు. మతవిరుద్ధమైన కొవ్వుగాని మరి యే యితర పదార్థముగాని యిందులో చేరియున్నదని ఋజువు చేసినవారికి రూ|| ౨౦౦౦ బహుమాన మివ్వబడును దీనివెల డబ్బా ౧ కి ౧-౨ అణాలు

మేనేజింగ్ ఏజంట్, **షేక్ చాందు**

ప్రొప్రైయిటర్సు.

కాలేరు క్రిష్ణయ్య అండ్ బ్రదర్సు

మహాంకాళి గుడివీధి, సికింద్రాబాదు-దక్కన్

స్వదేశీ స్టేషనరి కావలయునా?

అన్నిరకముల స్వదేశీ కాగితములును స్టార్ ఆఫ్ ఇండియా పెన్సిళ్లును, ప్రింటింగుఇంకులున్నానమ్మయిల్లప్పుడు స్టాకులో నుండును. వ్యాపారస్థులకు మా పుస్తకములపై వారిపేరఅచ్చొత్తించి యిచ్చెదము. పాఠశాలలనుండి జిల్లాలనుండి వచ్చు ఆర్డర్లను జాగ్రత్తగా విచారించెదము. ఉత్తరప్రత్యుత్తరములు ఇంగ్లీషులోజరుపవలెను.

ది దక్కన్ కమర్షియల్ ఆండుకో (మదా్రసు పెన్సిళ్లకు ఏజంట్లు)
గౌలిగూడ, హైదరాబాదు)

హాలీ కల్దారు మారకముజంత్రి

హాలీలకు కల్దారులు కల్దారులకు హాలీలు మారకము ౧ అణానుండి ౨౦౦ రూపాయిల వరకు లెక్కలువేసి ప్రకటింపబడినది. వ్యాపారస్థులకు చాల అవసరమైనది.

వెల ౨ అణాలుమాత్రమే

గోలకొండ పత్రికాలయము హైదరాబాదు

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటనవేయించి మీవ్యవహారమునందు లాభముపొందుడు. ఈపత్రిక నిజాంరాష్ట్రమునందంతటను బ్రిటిషిండియా యందును విరివిగాప్రచారముచేయుచున్నది. ప్రకటనరేట్ల వివరములకు:— మేనేజరు గోలకొండపత్రిక, హైదరాబాదు. అని వ్రాయుడు.

కౌలు, ఖుబూలియతులు

ఇచ్చి పుచ్చుకొనువారికి అనుకూలమగునటు మంచి షరతులు చేర్చి అందమగు కాగిదమ్ము ముద్రించబడినవి ౧౦౦ కి రు ౨ లు టప్పాఖర్చులు ప్రత్యేకము

ప్రాంసరీనోట్లు

బలిష్ఠమగు కాగితమున ముద్రించబడినవి ౧౦౦ కి రు ౨ లు. టప్పా ఖర్చులువేరు.

మరిన్ని, ఇతర ముద్రణపనులు సిద్ధముచేయబడును.

రశీదు ఫారములు, చెక్కు ఫారములు దరఖాస్తుఫారములు, టికెటు బుక్కులు, అహ్వానపత్రములు మొదలగునవి ఆర్డరు ప్రకారము సిద్ధముచేసి యివ్వబడును.

గోలకొండముద్రాక్షరశాల
త్రూపుబజారు, హైదరాబాదు

REG. No. N. 45

Reg. No. M. 2185

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad. Editor K. Balakrishna Reddy.